


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 6 డిసెంబర్ 2025 పేజీలు 11


# ముగిసిన భూముల వేలం



- హెచ్ఎండీఏకు వేలంలో రూ. 3,862 కోట్ల ఆదాయం
- హైదరాబాద్ రియల్ బూమ్‌కు దర్పణం.. గోల్డెన్ మైల్‌లో ఎకరా రూ. 77.75 కోట్లు
- హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ): హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రారాజుగా వెలుగొందుతోందని మరోసారి రుజువైంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన ప్రతిష్టాత్మక భూముల వేలం ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ వేలంపాటల ద్వారా హెచ్ఎండీఏ ఖజానాకు ఏకంగా రూ. 3,862.8 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. మెట్రోపాలిటన్ పరిధిలోని స్థలాలకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను ఈ ఫలితాలు కళ్లకు కట్టాయి.?గోల్డెన్ మైల్‌లో రికార్డు ధర తాజాగా ముగిసిన తుది దశ వేలంలో 'గోల్డెన్ మైల్' స్థలం హాట్ కేకులా అమ్ముడైంది. 1.98 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్‌ను కొయెస్ (%జూజుఖూ%) ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది.?ఈ ప్లాట్ ఆకారం భిన్నంగ ఉన్నప్పటికీ,

మిగతా 2లో

పేదల ఆకలి తీర్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్, జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఇందిరమ్మ క్యాంటీన్‌ను ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధి కోసం నగరానికి వచ్చే పేదలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించేందుకు ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బయట టీ కూడా 5 రూపాయలకు రాని పరిస్థితిలో, 5 రూపాయలకు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం ప్రజా పాలన ప్రభుత్వ సహృదయతకు ఉదాహరణ అన్నారు.పేదలు ఈ క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ కవిత గోపికృష్ణ, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆంజనేయులు, కృష్ణ యాదవ్, అజీమ్, మొయిస్, దాదు, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వినయ్ తదితర జిహెచ్ఎంసీ సంభందిత సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ యువకుడు రాజేష్ మృతిపై

# పోలీసులే బాధ్యులు

మందకృష్ణ మాదిగ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి ఘటనపై పోలీసులే పూర్తి బాధ్యత వహించాలంటూ ఎం.ఆర్.పీ.ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజేష్‌పై విచారణ పేరుతో పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడంతోనే యువకుడు మృతి చెందాడని తీవ్ర ఆరోపణలు చేశారు. "ఓ నిరపరాధ దళిత యువకుణ్ని విచారణ పేరుతో పోలీసులు హత్య చేశారు. ఇది అమానుషం, అంగీకరించలేని చర్య" అని మందకృష్ణ అభిప్రాయపడ్డారు.రాజేష్‌పై 8వ తేదీ ఫిర్యాదు అందిందని,

మిగతా 2లో

# తెలంగాణ ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి

- ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లయినా ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
- సమస్యలు పరిష్కరించకపోతే డిసెంబర్ 9 నుండి నిరాహార దీక్షలు చేపడుతామ్
- ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: డిసెంబర్ 9 నుండి ప్రారంభం అవుతున్న ప్రజాపాలన సంబరాల కన్న ముందే ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం యూనియన్లను పునరుద్ధరించాలి.లేనిచో ప్రజా పాలన సంబరాలను బహిష్కరిస్తాం మరియు నిరవధిక నిరహార దీక్ష చేస్తామని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి కొమిరెల్లి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని హెచ్చరించారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేస్తామని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని,రాబోవు పి.ఆర్.సి.పరిధిలోకి టి.ఎస్.ఆర్.టి.సీ కార్మికులను చేరుస్తామని.పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని,కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టో లో పెట్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెసు ప్రభుత్వం రావడానికి ఆర్టీసీ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు విశేష కృషి చేసారు. మరియు స్వయంగా నేను కేసిఆర్ ను ఓడించాలనే కస్సితో ఉద్యోగం పోతుందని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు జీప్ – జాత ద్వారా వివిధ డిపోలు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసానని తెలిపారు.ఆ తర్వాత ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి, ప్రాథమిక

మిగతా 2లో

# దీన్ దయాల్ నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో సిసి రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలనీలో పైప్ లైన్ సీసీ రోడ్డు పనులకు సుమారు 98 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరైనాయని తెలిపారు. అయితే పైపు లైన్ పనులు రోడ్ నెంబర్ 2, 3, 4 లలో పూర్తయిన క్రమంలో ఆ తదుపరి నేడు సిసి రోడ్డు పనులు ప్రారంభించుకోవటం జరిగిం దన్నారు. ఈ పనులలో నాణ్యత పాటించా లని, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆమె కాంట్రాక్టర్ ను అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి సీనియర్ నాయకులు వాసుదేవరావు , గున్నాల చంద్రశేఖర్ యాద వ్, రాజమౌళి, ఋషి ,మాధవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఒక గొప్ప మార్పుకి ఇదే శ్రీకారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవీస్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ "ఒక గొప్ప మార్పుకి ఇదే శ్రీకారం" అనే ఒక కార్యక్రమానికి తుదిరూపం తీసుకువచ్చిన నేపధ్యంలో, అందులో భాగంగా ట్రాఫిక్ పోలీసులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమ లో నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నగర పోలీస్‌లోని అన్ని ర్యాంకుల సిబ్బందికి శిక్షణను నిర్వహిం చాలని నగర పోలీస్ కమీషనర్ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నార్త్ జోన్, ట్రాఫిక్-1,సిబ్బందిక, గత నెల 24వ తేదినుంచి ఈనెల 3వ తేదివరకు ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస్, డి.సి.పి.ట్రాఫిక్-1 రాహుల్ హెగ్డే, అదనపు డి.సి.పి. సి. వేణుగోపాల్,నార్త్ డి స్ట్రిక్ట్ సన్నిహిత పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 రోజులపాటు నిర్వహించిన శిక్షణలో 452 మంది సిబ్బంది పాల్గొని,శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఇందులో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు,16 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 12మంది ఏ.ఎస్.ఐ.లు,ముగ్గురు డబ్ల్యు. ఏ.ఎస్.ఐ.లు,39 మంది హెడ్ కానిస్టేబుళ్లు,ఇద్దరు మహిళా హెడ్ కానిస్టేబుళ్లు, 129 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 19 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు, 227 మంది హోమ్ గార్డులు శిక్షణను



పూర్తి చేసుకున్న వారిలో ఉన్నారు. నగర పోలీస్ కమీషనర్ మార్గదర్శకత్వంలో సుదక్షిణంగా రూపొందించిన శిక్షణ మాడ్యూళ్ళను అనుభవజ్ఞులైన,నైపుణ్యం కలిగిన అధ్యాపకులు సమర్థవంతంగా బోధించారు. అన్ని శిక్షణ సెషన్లు క్రమబద్ధంగా నిర్వహించబడడమేగాకుండా, శ్రద్ధతో కూడిన అతిథి సేవలు,పరిశుభ్రమైన ఆహారం,అల్పాహారం అందించారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన సిబ్బందికి నిర్దేశిత విధానం ప్రకారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ -1 ఏ.సి.పి. జి. శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి

**మొదటి పేజీ తరువాయి :** సభ్యత్వానికి రాజీనామా చేసి ఐఎన్టీయుసీ అనుబంధ సంఘమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ లో నాతో పాటు వేలాది మంది కార్మికులను కూడా జాయిన్ చేయించానన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి ని కలిసినప్పుడు యూనియన్ల పునరుద్ధరణ, విలీన సమస్య ముఖ్యమంత్రి తో మాట్లాడి చేసుకోవాలని అంటూరు, మహేష్ కుమార్ గౌడ్ పి.సీ.సీ అధ్యక్షుల వారిని, ప్రభుత్వ సలహారు వేం నరేంద్ర రెడ్డి ని, వివేక్ వెంకటస్వామి కార్మిక శాఖ మంత్రి ని,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా,ఉద్యోగ సంఘాల సమస్యల పరిష్కారానికి వేసిన సబ్ కమిటీ సభ్యులైన కేశవ రావు ని,ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ని మరియు రాష్ట్ర మంత్రులందరికి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ని కూడా 3 సార్లు కలిసినాము. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఉద్యోగ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మీడియా తో మాటాడిన సమయం లో ఆర్టీసీలో యూనియన్లను అనుమతిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైన ఒక్క రూపాయి ఖర్చు లేని మేనిఫెస్టోలో పెట్టిన యూనియన్లను పునరుద్ధరణ చేయకపోవడం వలన కార్మికులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కాబట్టి డిసెంబర్ 9 నుండి ప్రారంభం అవుతున్న ప్రజాపాలన సంబరాలు కన్న ముందే ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం యూనియన్లను పునరుద్ధరించాలన్నారు. డిసెంబర్ 9 లోపు ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేయనిచో ప్రజాపాలన సంబరాలను బహిష్కరిస్తాం.మరియు. అతి త్వరలోనే యూనియన్ల పునరుద్ధరణకై ఇతర సమస్యల పరిష్కరించాలని నిరవధిక నిరహార దీక్ష పోరాట కార్యక్రమం చేస్తామని ముఖ్యమంత్రి కి మెమోరాండం ఇచ్చామన్నారు.

# డ్రగ్స్‌పై యువతలో చైతన్యం తీసుకురావాలి : జి. నగేష్

## వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో నో డ్రగ్స్, నో ఆల్కాహాల్, నో డ్రంక్ అండ్ డ్రైవ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నగేష్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:పెడదోవ పడుతున్న యువతలో అవగాహన కల్పించేందుకు వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం చైర్మన్ భారత ప్రసాద్ చేస్తున్న కృషి అభినందనీయమని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ జి.నగేష్ అన్నారు. వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో నో డ్రగ్స్, నో ఆల్కహాల్, నో డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో సమరాన్ని ప్రకటించింది. వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం చైర్మన్ భారత ప్రసాద్ ఆధ్వర్యంలో నో డ్రగ్స్, మద్యం నుండి యువతను కాపాడుకుందాం - నవభారతాన్ని నిర్మించుకుందాం పేరుతో రూపొందించిన పోస్టర్ ను జి. నగేష్ శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




నగేష్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్‌పై, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారిలో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సాంప్రదాయ వైభవం, ఆధునిక అధ్బుతత కలగలిసిన నూతన దుకాణం ప్రారంభంతో వనస్థలి మహిళలకు నాణ్యమైన చీరలు, ఆభరణాలు ఒకేచోట అందుబాటులో రావడం విశేషమని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన విభా ద లేబుల్ శారీస్ అండ్ జ్యువెల్లరీ షాపును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రాంతీయ వ్యాపార అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసపురం కాలనీ ప్రసిడెంట్, నాగార్జున కాలనీ మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అభ్యుదయ నగర్ కాలనీ ప్రసిడెంట్ గంగిరెడ్డి, క్రిష్టియన్ కాలనీ ప్రసిడెంట్ హరేందర్‌రెడ్డి, మల్లికార్జునగర్ ప్రసిడెంట్ నర్సిరెడ్డి, శ్రీనివాసపురం కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన భూముల వేలం

**మొదటి పేజీ తరువాయి :** పోటీ ఏమాత్రం తగ్గకపోవడం గమనార్హం. ?బిడ్డర్లు పోటీపడటంతో ఎకరా ధర రికార్డు స్థాయిలో రూ. 77.75 కోట్లు పలికింది. ?ఈ మొత్తం వేలం ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పోటీతత్వంతో నిర్వహించడంలో హెచ్ఎండీఏ కృతకృత్యమైంది. ఈ మెగా ఆక్షన్‌కు కుష్మాన్ %ఉ% వేక్‌ఫీల్డ్ ట్రాన్సాక్షన్ అడ్వైజర్లుగా వ్యవహరించగా, ఎంఎస్‌టీసీ ఈ-ఆక్షన్ ప్లాట్‌ఫామ్ సాంకేతిక సహకారాన్ని అందించింది. ఎలాంటి అవాంతరాలు లేకుండా బిడ్డింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో ఈ సంస్థల పాత్ర కీలకం.?తాజా వేలం ఫలితాలు దేశవ్యాప్తంగా పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరత్వాన్ని, భవిష్యత్తుపై ఉన్న నమ్మకాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మోనిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎండీఏ సాధించిన ఈ విజయం, మౌలిక వసతుల కల్పనకు మరింత ఊతమివ్వనుంది.

## కోదాడ యువకుడు రాజేష్ మృతిపై పోలీసులే బాధ్యులు

**మొదటి పేజీ తరువాయి :** 9వ తేదీ FIR నమోదు చేశామని, 10వ తేదీ కోర్టులో హాజరుపరిచామని పోలీసులు చెబుతున్న విషయాలన్నీ వాస్తవానికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారం మొత్తం కట్టుకథగా ఉందని వ్యాఖ్యానించారు.ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, అలాగే దోషులైన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతదేహంపై ఫ్లోరెన్స్ టీమ్‌తో రీ-పోస్టుమార్టం చేయాలని కూడా కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ, వేణుకుమార్, శివకుమార్, రాజేంద్ర, లలిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పూజ



త్యాగరాయగానసభలో కల్చరల్ ఫోటోగ్రాఫర్ సుధీర్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గానసభ అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధనమూర్తితో పాటు పలువురు కళాసంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ పూజాకార్యక్రమంలో పాల్గొని సుధీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

! ః ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పది ప్రాంతీయ సైనిక్ సంక్షేమ కార్యాలయాల ఆధ్వర్యంలో, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే ఎన్. సి. సి క్యాడెట్ల పాల్గొని సాయుధ దళాల పతాక దినోత్సవం 2025ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. 1950కు ముందు నుంచే సైనికుల పునరావాసం, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం 1949లో ఏర్పాటు చేసిన సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. గవర్నర్ చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభంసాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ చైర్మన్ అయిన గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, పతాక

## అత్యధిక విరాళాలు సేకరించిన రంగారెడ్డి జిల్లా మళ్లీ ముందంజ

దినోత్సవ స్టిక్కర్‌ను అంటించడం ద్వారా కార్యక్రమం ను ప్రారంభించారు. అత్యధిక విరాళాల సేకరణలో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఈ ఏడాది రాష్ట్రంలోనే అత్యధిక విరాళాలు సేకరించినందుకు రాష్ట్ర గవర్నర్, రంగారెడ్డి జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరికి, కల్నల్ రమేష్ కుమార్ సమక్షంలో ప్రత్యేక ట్రోఫీని అందజేశారు.

ముఖ్యమంత్రి నుండి రూ. 1 లక్ష విరాళంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కల్నల్ రమేష్ కుమార్ మరియు ఆర్ఎస్‌డబ్ల్యో శ్రీనేష్ కుమార్ నోరి తెలంగాణా అర్మడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే స్టిక్కర్‌ను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫ్లాగ్ డే ఫండ్‌కు రూ. 1,00,000 విరాళం ప్రకటించారు. స్వచ్ఛందంగా విరాళాలు అందించిన ఉద్యోగులకు ధన్యవాదాలు...

ఈ సందర్భంగా సైనిక సంక్షేమ శాఖ తరపున రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛందంగా విరాళాలు అందించిన గెజిటెడ్, నాన్-గెజిటెడ్, క్లాస్-4 ఉద్యోగులు, సెక్రటేరియట్ సిబ్బంది, డ్రైవర్లు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఎన్. సి. సి క్యాడెట్‌లను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నరోత్తమ్ రెడ్డి, అస్లాం, సరస్వతి, అనురాధ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్ లో శుక్రవారం ఎస్.వి.ఆర్ క్యాటరింగ్ నిర్వాహ కులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన నివా సంలో అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నేత మేకల రాముయా దవ్ తో పాటు, అయ్యప్ప భక్తులు, భజన బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 8 నుండి అంతర్జాతీయ కాంక్రీట్ సదస్సు ఏసీఈకాన్-2025కు హైదరాబాద్ వేదిక

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కాంక్రీట్ నాణ్యత, భవన నిర్మాణాల్లో అనుసరించాల్సిన ఆధునిక ప్రమాణాలపై కీలక చర్చలకు వేదికగా ఏషియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఎక్సలెన్స్ ఇన్ కాంక్రీట్ (%ూజజుజూచీ-%2025) ఈ నెల 8 నుంచి 10 వరకు నగరంలోని తాజ్ దక్కన్ హోటల్లో నిర్వహించనున్నట్లు ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. బేగంపేట పర్యాటక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సదస్సు బ్రోచర్‌ను ఆర్గనైజింగ్ కమిటీ కో-చైర్మన్ ఎస్పీ అంచూరి, ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ మనోజ్ కావాల్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా కాంక్రీట్ వినియోగం,అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు, పర్యావరణ హిత నిర్మాణాలు, ఆధునిక కాంక్రీట్ సాంకేతికత వంటి అంశాలపై మూడు రోజులపాటు నిపుణుల చర్చలు, సాంకేతిక సెషన్లు జరుగుతాయని తెలిపారు. సదస్సును ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ డైరెక్టర్ సహదేవ్ సింగ్, ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామచర్ల, ఎల్.పి.సింగ్ ముఖ్య అతిథులుగా ప్రారంభించనున్నారు. 20 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ నిర్మాణ



నిపుణులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్కిటెక్టులు, సివిల్ ఇంజనీర్లు, బిల్డర్లు, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ నిపుణులు, కాంక్రీట్ టెక్నాలజీ స్పెషలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. సదస్సు సందర్భంగా 70కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# డిసెంబర్ 7వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరుగబోయే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః ఈనెల 7వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరుగనున్న మహా ధర్నా కార్యక్రమా నికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పార్టీ పతాధికా రులు, మార్చాల అధ్యక్షులు, డివిజన్ కమిటి సభ్యులు, శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు ల చ్చిరెడ్డి కోరారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు ఆద్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, భూపాల్‌రెడ్డి, శ్రీధర్‌రావు, ప్రేమ్‌నాథ్, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, మహేష్‌గౌడ్, నందకిషోర్, చిత్రాంజన్, శ్రీనివాస్‌శర్మ, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహిళా నాయకురాలు దేవిక, నాయకులు మహేందర్‌రెడ్డి, కాంతారావు, ప్రభాకర్‌యాదవ్, రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, గోపి, రమేష్, శ్రీనివాస్‌రావు, కిషోర్, మురళి, విజయ్, సురేష్‌కుమార్, భాను, శివకుమార్, సంజీవ, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ పోలీస్ స్టేషన్ అభివృద్ధి-భద్రతా చర్యలకు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి హామీ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి),ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ని, అలాగే టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ అప్పలనాయుడు ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యవసరంగా చేపట్టాల్సిన పలు మరమ్మతులు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలు, చెట్ల కమ్మలు, శుభ్రత లోపాలు, పహరిగూడ ప్రాంతంలో నీటి సమస్యలు తదితర సమస్యల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారు. ఇందుకు సంబంధించి వినతి పత్రాన్ని డిప్యూటీ మేయర్ కి అందజేశారు. అదనంగా, ఓయూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు అందిస్తున్న ఫిర్యాదుల స్వభావం, వాటి పరిష్కారంపై ఉన్న లోపాలను కూడా డిప్యూటీ మేయర్ కి వివరించారు. ప్రజల న్యాయసంబంధ సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అప్పలనాయుడు గారు కోరగా, డిప్యూటీ మేయర్ వాటి వివరాలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అలాగే, పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కొన్ని అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అప్పలనాయుడు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ఓయూ పీఎస్ పరిధిలోని అన్ని ముఖ్య ఏరియాలను కవర్ చేసే విధంగా కొత్త సీసీ కెమెరాల అమరిక కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ చొరవతో ఓయూ పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి, భద్రత, ప్రజా సేవా వ్యవస్థలు త్వరలోనే మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో 33వ నేషనల్ హార్టికల్చర్ బోర్డు సమావేశం

## సమావేశంలో పాల్గొన్న బోర్డు డైరెక్టర్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃన్యూ ఢిల్లీలోని కృషి భవన్‌లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి వర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన జరిగిన 33వ నేషనల్ హార్టికల్చర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని డ్రాగన్ ఫ్రూట్ సహా తోటి వృత్తి పంటల అభివృద్ధికి కీలక సూచనలు అందించారు. ముఖ్యంగా నేల అనుకూలత, నీటి నిర్వహన, వ్యాధి నియంత్రణ, నాణ్యత, పరిమాణ మెరుగుదల, మార్కెటింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలను వివరించారు. రాష్ట్రాల వారిగా రోడ్ మ్యాప్ తయారీ, కోత అనంతరం నష్టాల తగ్గింపు, పంటల నిల్వ సామార్థ్యం పెంపు వంటి విషయాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.



**తుమ్మలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సనాల్ సలీంను ఆశీర్వదించండి**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శంబ రు:5): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సానాల్ సలీం ను ఆశీర్వ దించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థి సనల్ సలీం మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు రకాల పథకాలు అమలు తీరుపై గ్రామములోని నిరుపేదల సొంతింటి కళ నెరవే రుతుంధని అమే అన్నారు. గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. మన గ్రామాభివృద్ధి కోసం మన ఎమ్మెల్యే శంకరన్న కంకణం కట్టుకున్న దని అమే తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XIV-ADDITIONAL JUDICIAL MAGISTRATE FIRST CLASS JUDGE RANGA REDDY DISTRICT; AT :: HAYATHNAGAR**
**O.S.No: 1006 of 2025**

**1. Smt . M RAJYALAKSHMI,** W/o Late M RAMA KRISHNA
**2. S. Radhika,** W/o: Soppadandi Sreenath
**3. M VENKATESHWARLU,** S/o Late M RAMA KRISHNA,
**4. K AKHILA** W/o: K.Rajesh,
**5. M. JYOTHI PRIYA,** D/o Late M RAMA KRISHNA,
**....Plaintiff No.1 to 5**
**AND**
1. The Tahsildar, Hayathnagar, Ranga Reddy District, Telangana
2. All concerned.
**...Respondent/ Defendent**

That the above Named Plaintiff No.1 to Plaintiff No.5 Filed the above suit for declare them as the Legal heirs of the deceased M RAMA KRISHNA who died intestate on: 08-OCT-2015 , due to ill health leaving behind the Plaintiff No.1 to Plaintiff No.5 as his legal heirs The above suit is pending before the Honble Principal Junior Civil Judge Cum XIV-Additional Judicial Magistrate First Class Judge RangaReddy District At: HAYATHNAGAR and the suit is posted On: 16-12-2025 for any objections , if any person /s is /are having any objections he/she may appear before the Honble Court On: **16-12-2025 AT : 10:30 AM** either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence

**SCHEDULE OF PROPERTY**

All the open Plot bearing No: 16, forming part of land bearing Survey No.210/? at Batasingaram Village, Hayathnagar Taluq, R.R. District admeasuring 244 Square Yards., or 204 Sq.mtrs., and bounded as follows: NORTH: 25" FT WIDE ROAD,SOUTH: Plot No.17, EAST: Plot No.15, WEST: 20"FT WIDE ROAD.

**// BY ORDER OF THE HONOURABLE COURT//**

Sd/- **M.MANOJ KUMAR**
**JUPALLY VENKATESH, ADVOCATES**
H.No: 4-149 Maruthi Nagar, Malkajgiri, Secunderabad, Telangana-500047.
Ph.No: +91 8125534449.

# భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్

● కొండాపూర్ రాజరాజేశ్వర నగర్‌లో ఆయుఃవృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం ● అందుబాటులోకి హోమియో, న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపీలు




కొండాపూర్,మేజర్ న్యూస్ : భారత్ లో ప్రాచీన వైద్య విధానాలు తిరిగి ఆదరణ లభిస్తుండడం శుభసూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుః వృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుః వృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సంప్రదాయ వైద్యం ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగై నప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, %ాదీ×% రిటైర్డ్ %ూా+వీ% బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రబు వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

● ఆలయంలో నిత్య హోమాలు, నిత్య కల్యాణం, నిత్యాన్నదానం కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి

● వైకుంఠ ఏకాదశి కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపిస్థాం ● ఆలయ కమిటీ అధ్యక్షులు కొలిశెట్టి లక్ష్మయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు కొలిశెట్టి లక్ష్మయ్య, వైస్ చైర్మన్ బి.వి. పాపారావు, కార్యదర్శి సత్యనారాయణ, పాలకవర్గం సభ్యులతో కలిసి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ నగరంలోనే విశిష్టత కల్గిన శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో నిత్య హోమాలు, నిత్య కల్యాణం, నిత్యపారాయణం, నిత్య అన్నదానం కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయన్నారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా జరిపిస్తామని, గత సంవత్సరం 30 నుంచి 40 వేల మంది భక్తులు హాజరయ్యారని, ఈ సారి 50 వేల వరకు భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసాన్ని పురస్కరించుకొని తిరుప్పావై కార్యక్రమం ద్వారా స్వామి వారి మేలు కొలుపు కార్యక్రమం జరుగుతుందని, గోదాదేవి అమ్మ వారి ఆలయంలో కుంకుమార్చన, గోదా కళ్యాణం కార్యక్రమాలు జరుగుతాయని వైస్ చైర్మన్ పాపారావు, కార్యదర్శి సత్యనారాయణలు వివరించారు. ఆలయంలో జరుగుతున్న విశిష్టమైన కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, వైస్ చైర్మన్ బి.వి. పాపారావు, కార్యదర్శి సత్యనారాయణ, అడ్వైజర్ సూర్యనారాయణ, కె.ఎల్. గణపతి, సాంబశివరావు, రామలక్ష్మి, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యంపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపినగర్, నెహ్రూనగర్ ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్, విద్యుత్, స్ట్రీట్ లైట్స్, అర్బన్ ఫారెస్ట్, జలమండలి తదితర విభాగాల అధికారులతో కలిసి విస్తృత పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు కోరినట్టు నూతన సివరేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను నిర్మూలించేందుకు జలమండలి అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సీసీ రోడ్ల పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లను త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పారిశుద్ధ్యంపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి క్లోరినేషన్, దోమల నియంత్రణ చర్యలు కూడా నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నూతన స్ట్రీట్ లైట్స్ మరియు ఐమాస్ట్ లైట్స్‌ను దశల వారీగా ఏర్పాటు చేయాలంటూ సంబంధిత విభాగానికి సూచనలు ఇచ్చారు. నెహ్రూనగర్ కబురుస్తాన్‌లో పెరిగిన చెట్లను, కొమ్మలను తొలగించాలని యబీడీ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం రేషన్ షాప్ లో స్థానికులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, స్ట్రీట్ లైట్స్ ఏఈ లిఖిత, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు రమేష్, ముంతాజ్ బేగం, మహేందర్ సింగ్, నరసింహ రెడ్డి, యాదగిరి, దస్తగిరి, అలీం, ఖాదర్ ఖాన్, గౌతమ్, నరేందర్, మహేష్, నాందేవ్, షైబాజ్, వినయ్, విజయ్, అలాగే విద్యుత్, యూబీడి, శానిటేషన్ సిబ్బంది, స్థానిక వాసులు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## యువత ఆత్మత్యాగాలు చేయొద్దు : రుద్రశంకర్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : యువకులు ఆత్మత్యాగాలు చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుడు రుద్రశంకర్ పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఏ ఇతర ఉద్యమాలకు యువత దూరంగా ఉండాలని ఆర్థిక ఉద్యమం చేసి ఆకలిని దూరం చేసి యువత ఆర్థికంగా ఎదగాలని, ఐఏఎస్, ఐపీఎస్‌లు యువత ఎదగాలని ఆర్థిక విప్లవంపై దృష్టిపెట్టాలని, ఆర్థికంగా ఎదిగినపుడు సమాజంలో మార్పు తీసుకురావచ్చునని రుద్రశంకర్ తెలిపారు. తెలంగాణప్రభుత్వం రాగానే బీసీఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు అనుకూలంగా సీఎం వ్యవహరించారని,తాము హర్షించామని అన్నారు.కానీ బీసీ రిజర్వేషన్లపై సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ ఉద్యమంలో మొదటి ఆహుతి శ్రీకాంతాచారిదైతే, బీసీ ఉద్యమంలో ఈశ్వరాచారిది తొలి త్యాగమని అన్నారు. తెలంగాణలో అసలైన త్యాగాలు చేసిన సామాజిక వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని రుద్రశంకర్ అన్నారు. కానీ రాజకీయం చేసినవారే లబ్దిపొందారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే,ఎంపీ సీటులు కావాల్సిన వారికే ఉద్యమాలను రెచ్చగొడ్తారని, నిజమైన ఉద్యమకారులు మాత్రం త్యాగాలకు లోనవుతున్నారని, యువత జీవితాలను రాజకీయ నేతలకు అంకితం చేసి జీవిత్యాలనుఆత్మత్యాగం చేయవద్దని రుద్రశంకర్ అన్నారు. శవాలపై రాజకీయలు చేసే నేతలు పుట్టుకువస్తారని, నిజమైన ఉద్యమకారులు బలి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

**నివాళులు అర్పించిన బీసీ నేతలు :** బీసీ రిజర్వేషన్లకోసం ఆత్మత్యాగం చేసిన సాయి ఈశ్వరాచారికి తెలంగాణ ఉద్యమకారుడు(గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు) రుద్రశంకర్ ఘననివాళులు అర్పించారు. ఈశ్వరాచారి చనిపోయాడనే వార్త తెలియగానే గాంధీ హాస్పటల్‌కు వ చ్చారు రుద్రశంకర్. పలువురు బీసీ నేతలు హాజరయ్యారు. చెరుపల్లి నాగేశ్వరాచారి,నాగుల శ్రీనివాస్ యాదవ్ (అడ్వకేట్ జేఏసీ)పేరం అలేఖ్య, యాదగిరి, బీసీ నేత ఎర్ర సత్యంతో పాటు పలువురు తెలంగాణ విశ్వబ్రాహ్మణ నేతలు గాంధీ హాస్పటల్‌కు వ చ్చి ఈశ్వరాచారికి ఘన నివాళులు అర్పించారు. ఈశ్వరాచారి ఆత్మత్యాగం పట్ల బీసీ మంత్రులు, అధికార ప్రతిపక్ష నేతలు స్పందించకపోవడం బాధాకరమని బీసీనేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. పోరాటాల ద్వారానే, ఉద్యమాల ద్వారానే బీసీ రిజర్వేషన్లు సాధించాలని కోరారు.

## హిందూ నాగరికత ఆధ్యాత్మిక పరిణామానికి హైందవీయం ఒక నాంది

### తెలంగాణ శాసన మండలి చైర్మన్ మల్కా కొమరయ్య



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : హిందూ నాగరికత సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిణామానికి ఒక నాంది అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ మల్క కొమరయ్య అన్నారు. త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైందవియం పేరిట కూచిపూడి రూపక ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమరయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ 2009లో స్థాపించబడినప్పటి నుండి శాస్త్రీయ కళారూపానికి సేవలు అందిస్తూ.. కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కూచిపూడి హైందవియం రూపకర్త ఇందిరా పరాశరం నాలుగు సంవత్సరాల వయస్సులోనే కూచిపూడి నేర్చుకోవడం ప్రారంభించి కూచిపూడి నృత్యంలో ఎం.ఎ. పట్టా పొందిందన్నారు. బ్యాలెట్ లో వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, శంకరాచార్య, రామానుజ వంటి వ్యక్తుల రచనల కథన ప్రవాహాలను జీవం పోశాయని పేర్కొన్నారు. సభకు ముందు 'కళారత్న' బ్నిమ్ రచనలో డిఎస్ వి శాస్త్రి సంగీతం నిర్వహణలో ఇందిరా పరాశరం కొరియోగ్రఫీలో బ్యాలే నుఅద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ శ్రీనివాసన్ చక్రవర్తి, శ్రీకాంత్ బాడిగ, రాంబాబు బూరుగు, అల్లి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కళాప్రత్న డాక్టర్ పసుమర్తి వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరిలో 'జాగృతి జనం బాట'కు మంచి స్పందన

## మల్కాజిగిరిలో సమస్యలను ఎవరు పరిష్కరిస్తారో తేల్చుకోండి : కవిత





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను ఎవరు పరిష్కరిస్తారో తేల్చుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి ఆమె మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో
పర్యటించారు. తొలుతఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండచెరువు వద్ద ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల ప్రజలు సమస్యలతో ఆమెకు ఘన స్వాగతం పలికి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవితక్క మాట్లాడుతూ ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి వాటిని పరిష్కరించడమే
జాగృతి జనం బాట కార్యక్ర మం నిర్వహణ ముఖ్య ఉద్దే శ్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం తమ పోరాటం కొనసాగుతుంద న్నారు. మల్కాజిగిరిబలోని బండచెరువు కబ్జాదారులు బారిన పడి రోజు రోజుకు కుచించుకు పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చెరువులో గుర్రపు డెక్క కారణంగా రోజు రోజు
కాలుష్య కాసారంగా మారి పోతుందని వాపోయారు. ముఖ్యంగా గుర్రపు డెక్క తో దోమల బెడద విపరీతంగా ఉందని సమీప కాలనీల ప్రజలు ఇళ్ళలో ఉండలేక పోతున్నారని తెలిపారు.
ఇక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమైనారని విమర్శించారు. ప్రస్తుతం మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిచి ఉన్నా.., పెత్తనం అంతా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు కనుసన్నల్లోనే నడుస్తుందని అర్థమవుతుం దన్నారు. అలాగే మల్కాజిగిరి లో ఆర్ ఓబీ, ఆర్ యుబీ సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ పరిష్కరించాలని ఆమె సూచించారు. మల్కాజిగిరిలో నెలకొన్న సమస్యలను ఎవరు పరిష్కరిస్తారో ఇకనైనా తేల్చుకోవాలన్నారు.
మౌలాలి దర్గా సందర్శించిన కవిత



అనంతరం కవిత మౌలాలిలో పర్యటించారు. చారిత్రాత్మక మౌలాలి గుట్టపై కొలువైన హజ్రత్ అలీ (పంజాబాబా) దర్గాను ఆమె సందర్శించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలను ఆమె పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
ఇక్కడ దర్గాలో పని చేస్తున్న ముజావర్లకు జీతం పెంచాలని , కరెంట్ బిల్లు చెల్లింపు, ముజావర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వక్ఫ్ బోర్డు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు.
ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల స్థితి గతులలో నేటికీ ఎటువంటి మార్పు రావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల
సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. ప్రజా సమస్యలపై జాగృతి నాయకులు ఎక్కడికక్కడ నిలదీయాల్సిన అవసరం ఉందని, అప్పుడే వాటికి పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముజావర్ సయ్యద్, కరార్,లిఖ్విత్ అలీ, జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నవీన్ యాదవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ జంక్షన్ అభివృద్ధి పనులు అద్భుతంగా జరగాలి : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ ఇంజినీర్ ఈ.ఈ కార్తీక్, డీ.ఈ రఫీ, ఏ.ఈ సురేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి చంపాపేట్ చౌరస్తా లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ చౌరస్తా జంక్షన్ సర్కిల్ ప్రాంత పనుల పరిశీలన జంక్షన్ అభివృద్ధి అద్భుతంగా జరగాలని, చంపాపేట్ చౌరస్తా రోడ్డు విస్తరణకు కావాల్సిన చర్యలు చేపట్టాలని
ట్రాఫిక్ నియంత్రణ కోసం చంపాపేట చౌరస్తాలోని బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ప్రజల కోరిక మేరకు రోడ్డు మధ్యలో కి మార్చాలని తెలిపారు. స్థానిక వాసులు మరియు అంబేద్కర్ జజ్జీవన్ రావు విగ్రహాల జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులతో కలిసి శుక్రవారం ఆ ప్రాంతాన్ని జరుగుతున్న పనులు పరిశీలించారు. చంపాపేట్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం రోడ్లో వెళ్ళటానికి యూటర్న్ తీసుకోవడానికి వాహనదారులకు పాదచర్లకు అనేక ఇబ్బందుల గురవుతున్నందున విగ్రహాల ను రోడ్డు మధ్యలోకి మార్చాలని గతంలో నిర్ణయించినట్లు తెలిపారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విగ్రహాలను అక్కడి నుండి మార్చనున్నట్లు తెలిపారు.
పనులు జరుగుతున్న వేళ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, అంజి బస్తి వాసులు మంత్రి జగన్, యెడ నరేష్, శివ రాజ్, బి.రాము, బి.రవీందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## 7న ఆధ్యాత్మిక వేత్త దీదీ కృష్ణకుమారి హైదరాబాద్ సందర్శన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ మానవతావాది, ఆధ్యాత్మిక నాయకురాలు, సాధు వాస్వానీ మిషన్ గ్లోబల్ హెడ్ దీదీ కృష్ణ కుమారి ఈ నెల 7 న హైదరాబాద్ లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్, హైదరాబాద్ కొంపల్లిలోని సాధు వాస్వానీ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 గంటల నుండి 7:30 గంటల వరకు సికింద్రాబాద్ సిక్ విలేజ్ గల ఇంపీరియల్ గార్డెన్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'మీ విధిని రూపొందించండి – మీ మార్గాన్ని ఎవరు రూపొందిస్తారు? మీరు చేస్తారు' ('డిజైన్ యువర్ డెస్టిని హు షేప్స్ యువర్ పాథ్? యు డు') అనే అంశంపై దీదీ కృష్ణ కుమారి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని, ఆసక్తి కలిగిన వారు సంస్థ క్యూర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్ ట్రస్టీలు డాక్టర్ హరీష్ మీర్ చందని, హీరా రూపానీ లు హైదరాబాద్ హిమాయత్ నగర్ వారి కార్యాలంలో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.ప్రతి వ్యక్తి, నేపథ్యం, పరిస్థితితో సంబంధం లేకుండా, అంతర్గత అవగాహన, ఆత్మవిశ్వాసం, క్షమ, కరుణతో కూడిన జీవనం ద్వారా వారి విధిని ఎలా పునర్ రూపకల్పన చేసుకోవాలనే అంశాలపై దీదీ కృష్ణ తన ప్రసంగంలో తెలియజేస్తారని వారు వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించే ఈ కార్యక్రమంలో సభికుల ఎంపికలు, ఆలోచనలు, అంతర్గత వైఖరులు వారి జీవిత గమనాన్ని ఎలా రూపొందిస్తాయో అన్వేషించడానికి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. సాధు, తత్వవేత్త, విద్యావేత్త సాధు టి.ఎల్.వాస్వానీ ప్రపంచవ్యాప్తంగా మిషన్ మానవతావాద, మతాంతర వ్యాప్తిని విస్తరించిన అంతర్జాతీయంగా గౌరవించబడిన ఆధ్యాత్మిక గురువు దాదా జె.పి.వాస్వానీ ల సజీవ వారసత్వాలను దీదీ కృష్ణ కుమారి ముందుకు తీసుకువెళుతున్నారని తెలియజేశారు. ఎంచుకున్నారని తెలిపారు. "సాధు వాస్వానీ మిషన్ ఆధ్యాత్మిక, నైతిక కార్యక్రమాలతో పాటు, మానవతా సేవలో విస్తృతంగా పాల్గొంటుంది. దీదీ కృష్ణ కుమారి నాయకత్వం ఆధ్యాత్మికత, ఆచరణాత్మక వ్యక్తీకరణగా సేవ, నిస్వార్థ సేవ పట్ల బలమైన ప్రాధాన్యతనిస్తుంది" అని వారు వివరించారు.

# తెలుగువారి భజగోవిందం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రముఖ సినీ నేపథ్య గాయని, పద్మావతి బి.వి.యన్.యల్ పాడిన భజగోవిందం శ్లోకాలు శ్రవణమనోహరంగా ఉన్నాయి. శాస్త్రీయ సంగీతంలోనూ, లలిత సంగీతం లోనూ సుశిక్షితులైన గాన అనుభవం వినపడుతోంది. శ్లోకాలు పాడేటప్పుడు ఆయా రాగ చాయలు ప్రస్ఫుటంగా తెలుస్తున్నాయి. సాధారణంగా భజగోవింద శ్లోకాలు వినేటప్పుడు మాతృక గాయని విదుషీమణి యం.యస్. సుబ్బులక్ష్మి గారు గుర్తుకు వస్తారు. వినే శ్రోతలు కూడా మాతృకతో పోల్చుకుంటారు. అంతటి ఘనకీర్తి కలిగిన యం.యస్.సుబ్బులక్ష్మి గారు పాడిన భజగోవిందం మళ్ళీ పాడి ఆడియో విడుదల చేయడం సాహసమే అవుతుంది. గాయని పద్మావతి తమ సంగీత అనుభవంతో చాలా సమర్థవంతంగా, మాధుర్యంగా గానంచేశారు. యం.యస్. గాత్రంలోని గమకాలను, సంగతులను ఏదీ వదలకుండా అలవోకగా ఆలపించారు. యమన్ కళ్యాణి, బృందావన సారంగి, పంతువరాళి,భాగ్యశ్రీ, బేహాగ్, నాదనామక్రియ, కాపి, మోహన, దేశి, సింధుభైరవి రాగాలలో మనోహరంగా ఆలపించారు. ఆలాపనలో అంకితభావం, గానంలో శ్రద్ధ స్పష్టంగా తెలుస్తోంది. ఇన్ని సంవత్సరాలుగ వింటున్న యం.యస్. సుబ్బులక్ష్మి పాడిన భజగోవింద శ్లోకాలకి తెలుగు పరిమళాన్ని జోడించారు.

# గీతంలో అంతర్జాతీయ సదస్సు

### జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధనపై చర్చ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19–20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాల లో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడాని కి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి

GITAM
DEEMED TO BE UNIVERSITY

రూపొందించిన ప్రత్యేక కార్య క్రమాలు ఉంటాయన్నారు. ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన ప రి శో ధ కు ల కు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలిపారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు.మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం %www.lasacon2025vizag.com, or www.lasaindia.com%. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

# సాయి ఈశ్వర్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

- 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని కాంగ్రెస్ మోసం చేసింది
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాజ్యాంగ పదవుల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా తీన్మార్‌మల్లన్న కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న విశ్వకర్మ సాయి శ్రీనివాసచారి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని ఈ బలిదానానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. చారి చనిపోతు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ రాలేదని, ఒక బిసి బిడ్డగా బలిదానం చేసుకుంటేనైనా తెలంగాణలో ఉన్నటువంటి మన బిసి ప్రజానీకానికి మంచి జరుగుతుందేమోనని ఆశించి బలిదానం చేసుకున్నాడని ఆయన పేర్కొన్నారు. విశ్వకర్మ జాతి ముద్దు బిడ్డ అయిన సాయి ఈశ్వరాచారి ఆశయ సాధన కోసం బిసిలు ఏకం కావాలని, 42 శాతం బిసి రిజర్వేషన్ల సాదన కోసం ఈనెల 15 వ తేదీ న డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడానికి బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందని, అందుకోసం బిసిలంతా ఐకమత్యంతో ఉండి పోరాడి 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు పోరాడాలన్నారు. బలిదానం చేసుకున్న సాయి ఈశ్వరాచారి మృతదేహానికి జగన్నాదంతో పాటు విశ్వకర్మ ప్రతినిదులు నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన క్యాదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవాంచమురళి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, మహిళా గౌరవాధ్యక్షురాలు సావిత్రి పట్నాల, గౌరవ సలహదారులు కనపర్తి లక్ష్మణాచారి, కుల సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో వాయునాణ్యతను మెరుగు పరిచేందుకు ప్రభుత్వ విభాగాలు కలిసికట్టుగా పని చేయాలి

### జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ రఘు ప్రసాద్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం కింద నగర స్థాయి మానిటరింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ సి.ఎన్. రఘు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మూడు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీస్ అధికారులు (రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్), తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ,సివిల్ సప్లైస్, ట్రాన్స్‌పోర్ట్ శాఖ, సాంకేతిక నిపుణులు, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో నగరంలోని కాలుష్య హాట్‌స్పాట్లడేటా సమీక్ష , సిటీ యాక్షన్ ప్లాన్ పురోగతి పరిశీలన సూక్ష్మ స్థాయి వ్యూహాలు రోడ్డు ధూళి తగ్గింపు ,వాహనాల ఉద్గారాల నియంత్రణ ,పరిశ్రమల కాలుష్య నియంత్రణ , నిర్మాణ %ఢ% కూల్చివేత (%జఢణ%) వ్యర్థాల సమర్థ నిర్వహణ , పచ్చదనం విస్తరణ ప్రధాన నిర్మాణ ప్రదేశాల్లో రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థల పై సమీక్ష నిర్వహించారు. జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ రఘు ప్రసాద్... మాట్లాడుతూ వాయు నాణ్యతను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయం, నిర్దేశిత చట్టాల అమలు అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శాస్త్రవేత్తలు డా. ప్రసాద్ దాసరి, శ్రీమతి ఎన్. జయశ్రీలు ప్రధాన హాట్‌స్పాట్లలో తక్షణ, దీర్ఘకాలిక చర్యలు అవసరమని సూచించారు. ముఖ్యంగా పంజాగుట్ట పటాన్ చెరువు కారిడార్ , చార్మినార్%–%నాంపల్లి హెరిటేజ్ జోన్ ,హైటెక్ సిటీ ట్రాన్సిట్ కారిడార్ ఎంజీబీఎస్ %–%సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లలో పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. వాయు కాలుష్యం తగ్గించేందుక అధిక ట్రాఫిక్, అధిక కాలుష్య ప్రాంతాల్లో టీజీ ఎస్ ఆర్ టి సి ద్వారా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశపెట్టడం , సంప్రదాయ



ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ మూడు చక్ర వాహనాలతో భర్తీ చేయడం –అన్ని వాహనాలకు తప్పనిసరి పియుసి సర్టిఫికేట్, పాత వాహనాలపై కఠిన తనిఖీలు , టెలికాం నగర్, ఇంద్రమ్మ నగర్ వంటి కీలక ట్రాఫిక్ ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జులు , పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు , పౌరులు తమ నిర్మాణ వ్యర్థాలను జిహెచ్ఎంసి అధీకృత సంస్థలకు (రామ్‌కీ, సోమ శ్రీనివాస్ రెడ్డి) తక్కువ ధరలకు అప్పగించడం, రీసైకిల్ చేసిన నిర్మాణ పదార్థాల వినియోగం వంటివి చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్, ఇతర మున్సిపల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఆధునిక స్వచ్ఛ గాలి సాంకేతికతలను అవలంబించాలని, ఎన్సి ఏపి కార్యక్రమాలను వేగంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పౌరులు తమ సి %ఢ% డి వ్యర్థాల తరలింపుకు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నంబర్లలో 1800 120 1159, 1800 203 0033 ,జిహెచ్ఎంసి వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మహేష్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏ.పి.మహేష్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల సందర్భంగా ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి అధికారులను సూచించారు. మహేష్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలు ఈనెల 7వ తేదిన ఆదివారం జరుగనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ లోని స్ట్రాంగ్ రూమ్‌లు,ఎన్నికలు నిర్వహించే రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను,పోలింగ్ కేంద్రాలను,ఏర్పాట్లను డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య, ఓట్ల సంఖ్య,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను,ఎన్నికల సామాగ్రిని ఎప్పుడు పంపిణీ ,ఎంత మంది సిబ్బందిని నియమించారు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు,ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు తదితరర వివరాలను జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ కూలంకుశంగా అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం బ్యాలెట్ పత్రాలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మాట్లాడుతూ ఏన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఏలాంటి సమస్యలు ఉత్పన్నం తలెత్తకుండా, ఏన్నికల విధులు కేటాయించిన అధకారులందరు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ,సరిపడ్డ లైటింగ్,సి.సి.కెమెరాల ఏర్పాటుతోపాటు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్రలోని ముంబై,రాజస్తాన్‌లోని జైపూర్, భిల్వాడ, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖ పట్నం,రాజమండ్రి,గుంటూరు, తెలంగాణలోని ఖమ్మం,వరంగల్, కరీంనగర్‌లలో ఏన్నికలు జరుగనున్న నేపథ్యంలో అక్కడ విధులు కేటాయించిన సిబ్బందికి ముందస్తుగా ఏన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. హైదరాబాద్ ఏన్నికల సిబ్బందికి సామాగ్రిని అందజేసి,ఏన్నికల ప్రక్రిలో నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఆయన తెలిపారు. ఏన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని టీమ్ వర్క్‌గా పనిచేసి, విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం, లా ఆఫీసర్ శ్రీధర్, స్పెషల్ ఎగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసన్న, నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్,సి.ఐ. భరత్‌కుమార్, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## రాయల్ ఛాలెంజ్ వినూత్న ప్రచారం




అమీర్ పేట,మేజర్ న్యూస్: రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యువతను ఉద్దేశించి వినూత్న ప్రచారం ప్రారంభించింది. 'మై నహీ తో కౌన్ బి అనే నినాదంతో శక్తివంతమైన క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఈ విషయమైడి యాజియో ఇండియా, వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ – మార్కెటింగ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ తమ నూతన ప్రచారం ఆత్మవిశ్వాసం, ప్రామాణికతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రముఖ రాపర్ సృష్టి తవాడే ప్రచారానికి అంథెమ్ రూపొందించారన్నారు. క్రికెట్ ఐకాన్ స్మృతి మంధాన, యూత్ ఫేవరెట్ రణ్విజయ్ సింగ్, గేమింగ్ సంచలనం నమన్ "మోర్టల్" మాథుర్, స్వయంగా సృష్టి ఈ క్యాంపెయిన్‌లో కనిపిస్తారని వివరించారు. ప్రతి యువ భారతీయుడిని ముందుకు అడుగు వేయడానికి, 'నేను కాకపోతే ఎవరు?' అని గట్టిగా చెప్పడానికి ప్రేరేపించడమే ఈ ప్రచారం లక్ష్యమని తెలిపారు. క్రికెట్ స్టార్ స్మృతి మంధాన మాట్లాడుతూ మైదానంలో అయినా, బయట అయినా, అవసరమైనప్పుడు ముందుకొచ్చి నిలబడటమే నాకు బోల్డ్ అంటే అని అన్నారు. ఈ క్యాంపెయిన్ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, సహజ ప్రవృత్తిని విశ్వసించి క్షణాన్ని సొంతం చేసుకోవాలని గుర్తు చేస్తుందన్నారు. రణ్విజయ్ సింగ్ మాట్లాడుతూ ధైర్యం అంటే పెద్దగా అరిచేయడం కాదన్నారు. సరైన దాని కోసం నిలబడటం అని అభిప్రాయపడ్డారు. గేమింగ్ ప్రో నమన్ మాథుర్ (మోర్టల్) మాట్లాడుతూ ప్రతి మ్యాచ్ వ్యూహం, సహనం, ఆత్మవిశ్వాసానికి పరీక్ష అన్నారు. మై నహీ తో కౌన్ బి అనేది ప్రతిసారీ మనల్ని మనం బలంగా సమర్థించుకోవడానికి ఒక రిమైండర్ అని తెలిపారు. ఈ క్యాంపెయిన్ కేవలం ప్రకటన మాత్రమే కాదున్నారు. ధైర్యాన్ని తమ వ్యక్తిత్వంలో నిర్వచించే విధంగా ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించే ఒక ఉద్యమం అని తెలిపారు.

## 4రోజుల పాటు 'ఆరాధన' పద్యనాటకోత్సవాలు : లోకం కృష్ణయ్య



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆరాధన కల్చలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 17వ పద్యనాటకో త్సవాలు ఈనెల 23/24/25/26న నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ సా.5గం. లకు ఈ వేడుకలు ఉంటాయి.. బాలనాగమ్మ , పాండవోద్యోగము నుండి శయన దృశ్యం , భక్త కుచేల,దదిశి(పద్యనాటకాలు)–ప్రదర్శిస్తున్నారు. డాక్టర్ ఎంకే రాము, డాక్టర్ ఓలేటి పార్వతీశం,జస్టిస్ భాషా నవాజ్ ఖాన్, కిన్నెర రఘురాంలు –ఈ నాలుగురోజుల పాటు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు. బైసాదేవదాసు ,ఆచార్య టి.గౌరీశంకర్,కోట్ల హనుమంతరావు తదితరులు సభాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈ వేడుకలను ఆరాధన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లోకం కృష్ణయ్య నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆయన ఓ పత్రికాప్రకటనలో ఈ వివరాలను తెలిపారు. డా.సీహెచ్ శూలపాణి, హరిత, మయూరి,రాఘవేంద్రస్వామి,బాబురాజు తీట్ల, సోమరస్వామి చౌదరి,ఎం.సాళ్వాచారి, సురభి ప్రియాంక, సాయిలక్ష్మి, డా.చంద్రబాబునాయుడు,బి.పరమేశ్వర్,బీఎల్ స్వామి, మల్లాది వెంకటరమణ,సుదర్శన్, గురునాథాచారి,ఎం.అర్జునరావు ,రామారావు–లను ఈ వేడుకల్లో ఘనంగా సత్కరించానున్నారు.

## ఘనంగా "కొప్పుల" పుట్టినరోజు వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని శ్రీ స్పందన పాలాది పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, డివిజన్ నాయకులు భీమనపల్లి సిద్దు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లు మంగారెడ్డి, బిజెపి నాయకులు ఏంజాల జగన్, గోపి యాదవ్, మహమ్మద్ జాకీర్, నర్ర శ్రీను, కృష్ణంరాజు సాయి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల సరస్వతీ నగర్, దుర్గా నగర్‌లలో అభివృద్ధి పనుల ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాల సరస్వతీ నగర్, దుర్గా నగర్ లలో వివిధ అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. దుర్గా నగర్ లో దాదాపు 40 లక్షల రూపాయలతో నాలా వద్ద గోడ పనులను, బాల సరస్వతి నగర్ లో నారా మైసమ్మ దేవాలయం వద్ద దాదాపు నాలుగు లక్షల రూపాయలతో బోర్ వెల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ నగర్, దుర్గానగర్ లలో వరద నీటి ముంపు సమస్య నివారణకు అనేక పనులు చెప్పట్టమన్నారు. 25 లక్షల రూపాయలతో సర్దార్ పటేల్ నగర్ దుర్గానగర్ మెయిన్ రోడ్డు పైన నాలా పను లు (గ్రేటింగ్స్ ) చెప్పట్టానున్నామని తెలిపా రు. అలాగే, 4 లక్షల రూపాయల ఎంపి ఈటల రాజేందర్ నిధులతో నారా మైసమ్మ దేవాలయం వద్ద బోరెవెల్ పనులు చేపట్టానని, గ్రీనరీ అభివృద్ధి కూడా త్వరలో చేపడతామని చెప్పారు. ఓల్డ్ మల్కాజ్గిరి బొడ్రాయి వద్ద గల జ్యోతి రావు పూలె విగ్రహం వద్ద రైలింగ్ మరమ్మతలు చేప ట్టినట్టుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, షాలిని, బుజ్జి, నరేష్, జైకృష్ణ,సతీష్,ఉపేందర్, నర్సింగ్, రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో భారతీయ ప్రతిభకు గౌరవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కర్ణాటక మాజీ ప్రధాన కార్యదర్శి ఉబుంటు కన్సార్టియం వ్యవస్థాపక అధ్యక్షురాలు అయిన శ్రీమతి కె. రత్న ప్రభ, ఐఏఎస్ (రిటైర్డ్), అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. మలేషియాలోని బ్రిక్స్–ఆసియాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆమెకు ప్రతిష్టాత్మకమైన 'తున్ డాక్టర్ మహతిర్ మొహమ్మద్ గుడ్ గ్లోబల్ ఎగ్జాంప్లరీ లీడర్‌షిప్ అవార్డు'లిలిను ప్రదానం చేసింది.
అసాధారణ కృషికి గుర్తింపుపాలన, సంస్థాగత బలోపేతం, మరియు ముఖ్యంగా సమాజ–కేంద్రీకృత అభివృద్ధికి శ్రీమతి రత్న ప్రభ చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. బ్రిక్స్–ఆసియాన్ కౌన్సిల్ అధ్యక్షుడు

## రత్న ప్రభకు ప్రతిష్టాత్మక 'మహతిర్ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు'

మరియు నైజీరియా రాయబారి థాయలన్ నాథన్ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. ఉబుంటు లక్ష్యం మారదు: రత్న ప్రభ
అవార్డును అందుకున్న సందర్భంగా శ్రీమతి రత్న ప్రభ మాట్లాడుతూ, ఈ అంతర్జాతీయ గుర్తింపు 'ఉబుంటు'కు శుభారంభం మాత్రమేనని, కానీ తమ లక్ష్యం మారదని ఉద్ఘాటించారు. "అవార్డులతో సంబంధం లేకుండా, మేము 10,000 మంది మహిళా వ్యవస్థాపకులను చేరుకోవడం, వారికి డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వడం, 100 సంఘాలకు విస్తరించడం, ఎగుమతులను సులభతరం చేయడం మరియు భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలతో భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం కొనసాగిస్తాము" అని తెలిపారు.
రత్న ప్రభ సేవలు: రత్న ప్రభ మహిళా సాధికారత దిశగా చేసిన ప్రయాణం ఉబుంటు స్థాపనకు చాలా కాలం ముందు నుంచే ప్రారంభమైంది. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిగా (2014–2016) ఆమె కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కర్ణాటక పారిశ్రామిక విధానం 2014–19: ఈ విధానాన్ని రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. పారిశ్రామిక పార్కుల ఏర్పాటు: గుల్బర్గా, హారోహల్లి, మైసూరు మరియు ధార్వాడ్‌లలో నాలుగు పారిశ్రామిక పార్కులనుమహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. థింక్ బిగ్ సమ్మిట్: ఆసియాలోనే అతిపెద్ద మహిళా వ్యవస్థాపక సమావేశం అయిన 'థింక్ బిగ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సమ్మిట్' (నవంబర్ 14 %డ% 15, 2016)ను ఆమె %దీ×జుజ%లో విజయవంతంగా నిర్వహించారు. ఇందులో 2,500 మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## సోలిస్ జేపీ తొమ్మిది వందల డెబ్బై ఐదు ఆవిష్కరణతో నూతన తరం ట్రాక్టర్ సాంకేతికతకు నాంది

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ వ్యవసాయ సాంకేతిక రంగంలో కీలక ముందడుగుగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ సోలిస్, సరికొత్త నూతన తరం ట్రాక్టర్ వేదిక అయిన సోలిస్ జేపీ తొమ్మిది వందల డెబ్బై ఐదును ఈ రోజు ఆవిష్కరించింది. పూర్తిగా కొత్త సాంకేతిక వేదికపై రూపొందిన ఈ ట్రాక్టర్ ప్రగతిశీల భారత రైతు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధిక పనితీరు, మెరుగైన వినియోగ సౌకర్యం, ఎక్కువ ఉత్పాదకత సాధించేలా రూపొందించబడిందని సంస్థ వెల్లడించింది. వికసిత్ కిసాన్ లక్ష్యంగా రూపొందిన ఈ ట్రాక్టర్ వివిధ వ్యవసాయ పనుల్లో సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించే లక్షణాలతో తయారైంది. ఈ కొత్త ట్రాక్టర్‌లో అధునాతన జేపీ సాంకేతిక నాలుగు సిలిండర్ల ఇంజిన్‌ను ఉపయోగించారు. ఇది భారీ పనుల్లో రెండు వందల అయిదు న్యూటన్ మీటర్ల టార్క్‌తో పది శాతం అధిక శక్తిని అందిస్తుందని సోలిస్ వెల్లడించింది. ఇంధన పొదుపుతో పాటు దీర్ఘకాలిక విశ్వసనీయ పనితీరును అందించే ఈ ఇంజిన్‌కు భారతదేశంలో తొలిసారిగా పదిహేను ముందుకు, ఐదు వెనుకకు గెలిక్రమ చక్ర ప్రసార వ్యవస్థను అనుసంధానించారు. పక్కకు సులభంగా మార్చుకునే గేర్ విధానంతో పాటు ప్రతి ముఖ్య వ్యవసాయ అవసరానికి తగిన కనీసం అయిదు పనివేగాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సోలిస్ జేపీ తొమ్మిది వందల డెబ్బై ఐదు ట్రాక్టర్‌లో అమర్చిన తెలివైన దిశమార్పు వ్యవస్థ వల్ల కుదుపుల్లేని వేగవంతమైన మార్పులు సాధ్యమవుతాయని, దీనితో పొలం పనులు, లోడింగ్ కార్యకలాపాల్లో రైతు సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని సంస్థ స్పష్టం చేసింది. బలమైన నిచ్చెన ఆకారపు చట్రంతో రూపొందిన ఈ ట్రాక్టర్ అధిక స్థిరత్వం, తక్కువ



కంపనం, తక్కువ శబ్దంతో పనిచేసేలా ఉండి పొడవైన పని గంటల్లోనూ రైతుకు సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ సంయుక్త మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ భారతీయ రైతులకు రాబోయే తరాల ట్రాక్టర్ సాంకేతికతను అందించాలనే లక్ష్యంలో భాగంగా సోలిస్ జేపీ తొమ్మిది వందల డెబ్బై ఐదు ఆవిష్కరణ జరిగిందన్నారు. పూర్తిగా కొత్త జేపీ శ్రేణిలో ఇదే తొలి ట్రాక్టర్‌గా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలివైన ఇంజినీరింగ్‌తో దీన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈ ట్రాక్టర్ శక్తి, వినియోగ సౌకర్యం, బహుముఖ వినియోగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని పేర్కొన్నారు. వచ్చే పన్నెండు నెలల్లో ఇదే వేదికపై మరిన్ని అధునాతన ట్రాక్టర్లను ప్రవేశపెట్టి రైతుల ఉత్పాదకతను, సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు సోలిస్ కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు.

## జిస్మత్ మండీని ప్రారంభించిన సినీ నటుడు ధర్మ మహేష్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సినీ నటుడు, జిస్మత్ మండీ అధినేత ధర్మ మహేష్ చైతన్యపురిలో తమ రెండవ బ్రాంచ్ను ప్రారంభించారు. భోజనప్రియులకు నాణ్యతతో కూడిన నోరూరించే వంటకాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. సినీ నటుడు ధర్మ మహేష్ మాట్లాడుతూ తన కుమారుడు జగద్వాజపై ఉన్న ప్రేమతో గిస్మత్ మండీ జిస్మత్ మండీ గా మారుస్తూ అతిథి రంగంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రీబ్రాండింగ్ జిస్మాట్ నుంచి ఇస్మాత్ కు మార్చాము ఇది నాణ్యత, భావోద్వేగం, వారసత్వం ద్వారా ప్రేరణ పొందిన కొత్త దశను సూచిస్తుందని అన్నారు. భావోద్వేగపరంగా, ఈ పరివర్తన మరింత లోతుగా సాగుతుంది. ధర్మ మహేష్ కంపెనీ యొక్క మొత్తం యాజమాన్యాన్ని తన కుమారుడు జగద్వాజకు అంకితం చేస్తున్నాడు, ఆ పరివర్తన పూర్తయ్యే వరకు, కార్యకలాపాలు విస్తరణను పర్యవేక్షిస్తునాము. ఇక్కడ ప్రతి బిర్యానీ ప్లేట్, మా అతిథుల ప్రతి చిరునవ్వు, ఆహ్లాదాన్ని కలిగి ఉంటాయి. మేము అందించే రుచి, నాణ్యత మరియు ఆప్యాయత ఈ కొత్త గుర్తింపు కింద మరింత బలంగా పెరుగుతాయి. "ఈ పరిణామం రాబోయే దశాబ్దాల పాటు బ్రాండ్ ను బలోపేతం చేస్తుందని అని విశ్వసిస్తునాము అన్నారు.

## దత్తాత్రేయ జయంతి సందర్భంగా 'మర్రి మమతారెడ్డి' ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దత్తాత్రేయ జయంతి సందర్భంగా గురువారం గౌతమ్ నగర్ డివిజన్ వాణి నగర్ లో గల శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి
మర్రి మమతారెడ్డి, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం ఆరాధన లు చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతా రెడ్డి మాట్లాడుతూ, సమాజం లో ఆధ్యాత్మికత, ఐక్యత, సానుకూల వాతావరణం మరింత గా పెంపొందాలని ఆకాంక్షించారు. దేవాలయాల అభివృద్ధి ద్వారా సమాజంలో సాంస్కృతిక విలువలు మరింత బల పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### ప్రజల్లోకి భరోసా సందేశం కోసం హైదరాబాద్‌లో జాగృతి జనం బాట కార్యక్రమం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణా జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రుప్ సింగ్ పిలుపుతో నగరంలో జాగృతి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బండారి మహేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు.
డిసెంబర్ 4 నుండి 14 వరకు, హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల్లో జరగనున్న జాగృతి జనం బాట కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఎల్. రుప్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ఎన్ని ప్రభుత్వాలు మారినా బ్రతుకు మారని అణగారిన ప్రజలకు భరోసా ఇచ్చే మూటగా జనం బాట నిలవాలి. కవితక్క ఇచ్చిన నినాదాన్ని ప్రజల్లోకు తీసుకెళ్లే బాధ్యత జాగృతి నాయకులపై ఉంది," అని పిలుపునిచ్చారు. తర్వాత రోజుకు మూడు నియోజకవర్గాల్లో నిర్వహించే కార్యక్రమాలపై స్పష్టమైన రూట్ మ్యాప్‌ను కూడా రూపొందించినట్లు అయన తెలిపారు. ఈ సమావేశంలో జాగృతి ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి,, లీగల్ సెల్ నరేందర్, కావూరి వెంకటేష్, రాధాకృష్ణ, ధరణి రాణి, మనోజ్, శ్రీను, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత నారి కేల నరేశ్ స్వామి ఇరుముడి కార్యక్రమం లో ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ పాల్గొని పూజ ను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం లో నరేశ్ స్వామి కుటుంబ సభ్యుల తో పాటు ఇతర స్వాములు, పార్టీ నేతలు కూడా పాల్గొన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# కాలనీ అభివృద్ధికి రూ.10 లక్షల మంజూరు

## కాలనీ అసోసియేషన్ సభ్యులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆదర్శ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.10,00,000/- పది లక్షల అంచనా వ్యయం తో ప్రతిపాదించిన పనులకు ఎస్డిఎఫ్ నిధుల ద్వారా కేటాయించిన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కాలనీ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కాలనీలో చిన్న చిన్న సమావేశాలు, ఫంక్షన్స్ నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గాంధీ తెలిపారు.అదే విధంగా కాలనీ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని, ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని ప్రకటించారు. శేరిలింగంపల్లి డివిజన్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు.అదేవిధంగా కాలనీ లో నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. “ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. నేర శోధన, నేర నివారణలో ఇవి ఎంతో ఉపయోగపడతాయి,” అని పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా అదనంగా రూ.1 కోటి కేటాయించడంతో పాటు, ప్రతి కాలనీ%-%బస్తీలో ఈ నిఘా వ్యవస్థ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు వారికి మరింత మద్దతు ఇస్తాయని చెప్పారు.అనంతరం ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ సీసీ కెమెరాల ఏర్పాటుకు వెంటనే స్పందించి రూ.10 లక్షల నిధుల మంజూరులో సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నందుకు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, జి.వి.రావు, తంబీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు లబ్ధి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్‌లు అందజేత

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన మల్కాజిగిరి నియోజకవర్గం లోని పలువురుకి శుక్రవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్‌చెక్ లు ఎల్ ఓసీ పత్రాలను పంపిణీ చేశారు. ఇందులో మొత్తం 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు, 4 ఎల్ ఓసీ లను కలిపి మొత్తం రూ 7,10,000 వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు.ఇందులో మచ్చబొల్లారం డివి జన్ కు చెందిన వరలక్ష్మి కి రూ 1,50,000, నేరేడ్‌మెట్ డివిజన్ చిట్టెమ్మ ఎల్ ఓసీ రూ 1,50,000, కె.మురళీధర్ సీఎం ఆర్ ఎఫ్ 60,000. మొత్తం రూ2,10,000, వినాయక్ నగర్ పి.సాయిలు ఎల్ ఓసీ రూ1,50,000, మల్కాజిగిరి డివిజన్ కె. సిద్ధార్థ్ ఎల్ ఓసీ రూ 2,00,000 మంజూరైనాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ సహాయా న్ని వేగంగా అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం సంక్షేమం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దీని ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుం టానని వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీ.కే హను మంతరావు, మధుసూదన్ రెడ్డి, డోలి రమేష్ శోభన్ బాబు,తులసి సురేష్ సర్వే నరేష్ ఫరీద్, చిందం శ్రీనివాస్, శివగౌడ్, సాయిగౌడ్, సుమన్ గౌడ్, రమేష్, రవీందర్, సంపత్ యాదవ్, పవన్ , లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అందరికీ అందుబాటులో ఉంటా

## శ్రీకృష్ణనగర్‌లోని మున్నూరు కాపు సంఘం అభినందన సభలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, పార్టీలకతీతంగా నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం కృషి చేస్తానని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణనగర్‌లోని మున్నూరు కాపు సంఘంలో ఎమ్మెల్యేను సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నవీన్ యాదవ్ ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలందరూ సమానమే: గతంలో కొందరు ఎమ్మెల్యేలు తమ పార్టీ కార్యకర్తలకు నచ్చిన వారికే పనులు చేసిన దాఖలాలు ఉన్నాయి. కానీ, నాకు ఓట్లు వేసినా వేయకపోయినా నియోజకవర్గం ప్రజలందరూ నాకు సమానమే,” అని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు: ప్రస్తుతం నియోజకవర్గంలో ?250 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. నిధుల కోసం వినతి: నిన్ననే కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులను కలిసి మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరానని, అందుకు వారు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి: డివిజన్ల వారీగా అధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలోని సమస్యలన్నింటిపై దృష్టి సారించి ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్నూరు కాపు భవనానికి సహకారం: మున్నూరు కాపులకు కోకాపేటలో కేటాయించిన ఐదెకరాల స్థలంలో భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తన విజయం కోసం అండగా నిలబడి గెలిపించిన కాపు సంఘాల నేతలందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయ ప్రాధాన్యత కోరిన మున్నూరు కాపు నేతలు: ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనార్టీ ఓటర్ల తర్వాత అత్యధిక ఓటర్లు ఉన్నది మున్నూరు కాపులేనని, కావున వారికి రాజకీయ ప్రాధాన్యతఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో శ్రీకృష్ణనగర్ మున్నూరు సంఘం గౌరవ అధ్యక్షులు మామిడాల రాజు, అధ్యక్షులు బుడుగు రవి, ప్రధాన కార్యదర్శి సతీష్, మాజీ అధ్యక్షులు కోల శివకుమార్, పెరిక రవి, ప్రభాకర్, సంపత్, యశ్వంత్, సతీష్, సీనియర్ సభ్యులు బాలయ్య, దామోదర్, ఐల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి పథకాల కింద మంజూరైన చెక్కులను జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ శుక్రవారం పంపిణీ చేశారు. యూసుఫ్‌గూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్రగడ్డకు చెందిన లబ్ధిదారులకు ఆయన ఈ చెక్కులను అందజేశారు. ఆర్థిక భరోసా కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే నవీన్ యాదవ్ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద మరియు ఆదరణ అవసరమైన కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు వేలాది పేద కుటుంబాలకు పెళ్లి ఖర్చుల విషయంలో పెద్ద అండగానిలుస్తున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులందరూ ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబర్‌పేట్ శంకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు శుక్రవారం అంబర్ పేట్ శంకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించిన సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, వైస్ ప్రసిడెంట్ నరోత్తమ్‌కుమార్‌లు శంకర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో సునిల్, లోకేష్ పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మల్కాజ్‌గిరి మనీషా ప్రియా గార్డెన్స్‌లో ఈనెల 7న యాదవ జెఎసి ఆవిర్భావ సభ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలో దాదాపు 30 కోట్ల పైన జనాభా యాదవులు ఉన్నారు. యాదవులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా, రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారు. దేశంలో యాదవులు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడుతున్నారు. ఇప్పటివరకు ఉన్న యాదవ సంఘాలు దేశంలో ఉన్న యాదవులను ఒక్కతాటి మీదకు తీసుకురాలేకపోయారు దీనికి ప్రధాన కారణం యాదవులు వివిధ రాజకీయ పార్టీలలో ఉండి వారి కనుసన్నలలో బతకడం, యాదవుల అభివృద్ధికి ఎటువంటి నిర్దిష్టమైన ప్రణాళికలు లేక పోవడమే. మూడు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో అలుపెరుగని యోధుడిగా అనేక సామాజిక ఉద్యమాలకు పురుడుపోసి ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న యాదవ ముద్దుబిడ్డ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ జాతిని ఐక్యం చేస్తు యాదవ జె.ఎ.సి ఆవిర్భావ సభను అల్లాడి శరత్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగిందని యాదవ సంఘం ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదవులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అన్ని రంగాలలో మన జనాభా నిష్పత్తి ప్రకారంగా రాణించాలంటే అందరం కలిసి నిస్వార్ధంగా ఐక్యమైన ఉద్యమించాల్సిన చారిత్రత్మక అవసరం ఈ రాష్ట్రంలో నెలకొని ఉందని తెలిపారు. ఈ తెలంగాణ గడ్డమీద యాదవ జాతిని నిస్వార్ధంగా నడిపించే నాయకులు లేక అనేక సిద్ధాంతాలను నెత్తిన ఎత్తుకొని అస్తిత్వం కోసం ఫలితం లేని ప్రాణ త్యాగాలను నిరంతరం యాదవులు ఎందరో ఇప్పటివరకు ( దొడ్డి కొమరయ్య, బెల్లి లలితక్క, సాంబశివుడు ) చేశారు. ఏడు దశాబ్దాలు చాలా నష్టపోయాం మొన్నటికి మొన్న నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదయ్య యాదవ్ పై జరిగిన దాడి వరకు నిరంతరం యాదవులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇక చాలు ఇక మీదట అలా జరుగవద్దంటె అందుకు నిస్వార్ధ నాయకులై యాదవ జాతిని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యాదవ బిడ్డపై ఉందని ప్రతినిధులు తెలిపారు. ఈ దేశంలో మనకు ఎవరికి లేని ఘనమైన పరిపాలన చరిత్ర ఉంది. కాబట్టి యాదవులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో మన వాటా, రాజ్యాధికారిన్ని సాధించేందుకు ఏర్పాటు చేయబడుతున్న జె.ఎ.సి సభకు ప్రతి ఒక్క యాదవ సంఘం నాయకులు, ప్రతినిధులు నిస్వార్ధంగా సమావేశంలో పాల్గొని తమ మద్దతుని ప్రకటించి ఐక్యతను చాటి మన భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం, రాజ్యాధికారం వైపు ప్రయాణించాలంటే యాదవులందరూ విదేశాలలో 45 సంవత్సరాల క్రితమే రష్యా దేశంలో వ్యవసాయ శాస్త్రంలో విద్యను అభ్యసించి ప్రపంచంలో దాదాపు 10 దేశాలు పర్యటించి ప్రజల జీవన విధానాన్ని అర్ధం చేసుకొని భారతదేశంలో కేరళ, రజస్థాన్, హర్యానా, డిల్లీ రాష్ట్రాలలో వ్యవసాయ శాఖలో ఉద్యోగం చేసి 1992 సంవత్సరంలో వ్యవసాయ శాఖ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గా చేరి 2018 అక్టోబర్‌లో మేడ్చల్ జిల్లా అధికారిగా పని చేసి రిటైర్డ్ అయిన డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్ నాయకత్వంలో యాదవులకు రాజ్యాధికార దివగా ఉద్యమించాల్సిన అత్యవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యాదవ సంఘాల నాయకులు, మేధావులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాలలో స్థిరపడిన యాదవ ప్రముఖులు పాల్గొని యాదవ జె.ఎ.సి ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని యాదవ ప్రతినిధులు కోరారు. ఈ ఆవిర్భావ సభ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మాజీ మంత్రి వర్యులు సి. కృష్ణ యాదవ్, అఖిల భారత యాదవ సేవా సంఘం రాష్ట అధ్యక్షులు దారమోని బక్కన్నయాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, గొల్ల, కురుమ డోల్ దెబ్బ ప్రతినిధి బెల్లి చంద్రశేఖర్ యాదవ్, భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ అధ్యక్షులు కురాకుల నాగభూషణం యాదవ్, యాదవ్స్ సేవా సంఘం ఫౌండర్ ప్రసిడెంట్ అల్లాడి శరత్ కుమార్ యాదవ్, యాదవ్స్ సేవా సంఘం ఫౌండర్ తోకల మహేష్‌యాదవ్, జుర్రు అరుణ్ యాదవ్, భారత యాదవ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సందవేణి మంజులవాణి యాదవ్, ఫిష్ సొసైటీ జాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందబోయిన ప్రసాద్ యాదవ్, ఫీష్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గున్న భీమయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ మారమోని ప్రశాంత్ యాదవ్, సామాజిక తెలంగాణ మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన మహేష్ యాదవ్, యాదవ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కడారి కాశీం యాదవ్, యాదవ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అప్పల నరేష్ యాదవ్, మండల్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు మేకల శవశంకర్ యాదవ్, యాదవ సంక్షేమ సంగం రాష్ట్ర యూత్ అధ్యక్షులు బీనవేణి మల్లేష్ యాదవ్ ఇతర విధ్యార్ది సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని ఆవిర్భావ సభకు యాదవులు తరలి రావాలని ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## ఇదిగో పేపర్ హెడ్‌లైన్ స్టైల్లో, సంక్షిప్తంగా, స్పష్టంగా రాసిన న్యూస్ ఆర్టికల్

### పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో యూట్యూబ్ జర్నలిస్టు అరెస్ట్.

### రియల్ ఎస్టేట్ సంస్థపై ?40 లక్షల కోసం డిమాండ్ ఆరోపణలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రియల్ ఎస్టేట్ కంపెనీపై తప్పుడు వీడియోలు ప్రచురించి, అవి తొలగించేందుకు 40 లక్షలు డిమాండ్ చేసిన ఘటనలో ఫ్రీలాన్స్ యూట్యూబ్ జర్నలిస్టు మునిగే మహేందర్‌ను పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్. కె .ఎస్ ఫై టీవీ లో ఫ్రీ లాన్స్ జర్నలిస్టు గా పని చేస్తున్న మహేందర్, తనతో కలిసి మరో నలుగురు జర్నలిస్టు లతో ఈ బెదిరింపు ల కు పాల్పడినట్లు దర్యాప్తులో బయటపడింది. తుమ్మలపల్లి (వికారాబాద్)లోని “పీకాక్ అవెన్యూ (అవర్ నెస్ట్)” ప్రాజెక్టు పై తప్పుడు, దూషణాత్మక వీడియోలు తయారు చేసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసినట్లు ఫిర్యాదుదారు ఎస్ .ఎస్.ఎల్ ఇన్ఫ్రా చైర్మన్ శివాపురం సురేంద్రకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహేందర్ వద్ద నుంచి పోలీసులు మొబైల్ ఫోన్, వాట్సాప్ చాట్లు, వాయిస్ రికార్డింగ్లు వంటి డిజిటల్ సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, సహనిందితులు వేంకటేష్, కిరణ్, మహేందర్ (ఎస్ .సి. బి ఛానల్), మజీద్ (ఎం.అర్. న్యూస్) పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి అరెస్టుకు ప్రత్యేక టీములు పని చేస్తున్నాయనీ పశ్చిమ మండల డిసిపి చింతమనేని శ్రీనివాస్ విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. అరెస్టు చేసిన మహేందర్‌ను కోర్టులో హాజరు పరచగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందనీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి దేవుళ్లను అవమానపరచడం మానుకోవాలి

### సిఎం వాఖ్యలను ఖండించిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఒక సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని దేవుళ్లను ఉదహరిస్తు చేసిన వాఖ్యలు సనాతన ధర్మానికి వ్యతిరేకం అని, నిత్య దూప, దీప నైవేద్యాలతో పూజించే దేవుళ్లను తక్కువ చేసి ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాట్లాడడం శోచనీయమని ఈ విషయంపై రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం వారు తీవ్రంగా ఖండించారు. ఇక నుండైనా ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్లుగా వ్యాఖ్యలుండాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చింతపల్లి మంగపతిరావు, అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణలు హితవు పలికారు.

# మాదాపూర్ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన ఇండియా ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్ 2025



మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ‘ఇండియా ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్ 2025’ ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ డైరెక్టర్ వల్లూరు కాంతి ఐఏఎస్ ఈ కార్యక్రమాన్ని మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ లో ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ లో స్కాల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్. ఎలెక్ట్ ప్రెసిడెంట్ ఎన్.ఎస్.ఎన్. మోహన్, టూరిజం అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సునీల్ కుమార్, టూర్స్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు లియాకత్ అలీ, ఎఫ్‌టీసీసీఐ టూరిజం కమిటీ చైర్మన్ వాల్మీకి కిషన్, ఉఫ్టీసీ కోఆర్డినేటర్ సిరాజ్ అంసారి, టాటా ఉపాధ్యక్షురాలు సుజునా కుమార్‌తో పాటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వ, ప్రైవేట్ పర్యాటక, హాస్పిటాలిటీ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. దేశంలోని ప్రముఖ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్‌లలో ఒకటైన ఈ ఐఐటీఎమ్ డిసెంబర్ 4 నుంచి 6 వరకు మూడు రోజుల పాటు కొనసాగనుండగా, భారతదేశం తో పాటు విదేశీ పర్యాటక రంగ సామర్థ్యం, వైవిధ్యాలను ప్రదర్శించే ముఖ్య వేదికగా నిలవనుంది. ఈ ఎడిషన్‌లో 25 రాష్ట్రాల నుంచి, 10 దేశాల నుంచి 200కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటుండగా, ప్రభుత్వ, ప్రైవేట్ పర్యాటక శాఖలు, ట్రావెల్, హాస్పిటాలిటీ సంస్థలు తమ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. బిజినెస్ టు బిజినెస్, బిజినెస్ టు కన్స్యూమర్ వేదికగా ఐఐటీఎమ్ గుర్తింపు పొందినదిగా, ట్రావెల్ వ్యాపారాల మధ్య అనుసంధానం, నెట్‌వర్కింగ్, భాగస్వామ్యాలు, డెస్టినేషన్ ప్రమోషన్లకు ఇది కీలకంగా నిలుస్తోంది. లీజర్, అడ్వెంచర్, మీస్ పర్యాటకం, డెస్టినేషన్ వివాహాలు, విద్యా, వైద్య పర్యాటనం వంటి విభిన్న విభాగాల సమగ్ర ప్రదర్శనతో పాటు నూతన ప్రయాణ ప్యాకేజీలు, ఆధునిక ట్రావెల్ టెక్నాలజీ పరిష్కారాలు, రంగంలోని తాజా ధోరణులను సందర్శకులు ఇక్కడ తెలుసుకునే అవకాశం పొందుతున్నారు. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక, వ్యాపార కేంద్రంగా నిలుస్తూ, ప్రపంచ స్థాయి మీస్ మౌలిక సదుపాయాలు, కన్వెన్షన్ సెంటర్లు, హాస్పిటాలిటీ బ్రాండ్లు, మెరుగైన కనెక్టివిటీతో పాటు చారిత్రక వారసత్వం, వంటకాల ప్రత్యేకత, టెక్నాలజీ హబ్ హెూదాతో జాతీయ పర్యాటక రంగంలో కీలక స్థానాన్ని సంపాదించుకున్నదని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్ఫియర్ ట్రావెల్ మీడియా డైరెక్టర్ సంజయ్ హాఖూ మాట్లాడుతూ వ్యాపార అనుసంధానాలు, దీర్ఘకాలిక భాగస్వామ్యాలే ఐఐటీఎమ్ హైదరాబాద్ లక్ష్యమని, నిర్మిత బి2బి సమావేశాలు, నెట్‌వర్కింగ్ సెషన్లు, ప్రెజెంటేషన్లు, ట్రావెల్ టెక్నాలజీ డెమోలు ప్రత్యేకంగా నిలుస్తాయని చెప్పారు. మరో డైరెక్టర్ రోహిత్ హంగల్ మాట్లాడుతూ దేశీయ పర్యాటకం ట్రావెల్ రంగానికి ప్రధాన వృద్ధి ఇంధనమని, కేరళ, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలు తమ ప్రత్యేక ఆకర్షణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. టూరిజం మలేషియా, నేపాల్ టూరిజం బోర్డు వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా పాల్గొనడంతో విదేశీ పర్యాటకం, క్రూయిజ్‌లు, లగ్జరీ ప్రయాణ అనుభవాలకు ఐఐటీఎమ్ హైదరాబాద్ వ్యూహాత్మక వేదికగా నిలుస్తోందని నిర్వాహకులు వెల్లడించారు.

# కోటప్పకొండలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా కోటప్పకొండ శివాలయంలో మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, మిత్ర బృందంతో కలిసి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.



కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్
119 డివిజన్ లో వికలాంగులకు
,విడోస్, ఒంటరి మహిళ పింఛన్
వృద్ధులకు పెన్షన్ రాని వారికి
ప్రతినెల సుమారు 300 మంది పైగా
500/ చొప్పున గత కొంతకాలంగా
కార్పొరేటర్ నివాసంలో
అందజేస్తున్నారు
**మేజర్ న్యూస్ కొంపల్లి**



సూర్య
www.suryaa.com
శనివారం
6 డిసెంబర్ 2025

# కరోనా కల్లోలంలో సైబరాబాద్ తెగువకు అక్షర రూపం "ది ఏక్స్ట్రా మైల్"... పుస్తక ఆవిష్కణ..




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్డులోని హోటల్ దాస్‌పల్లా కన్‌వెన్షన్‌హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం "ది ఏక్స్ట్రా మైల్" అనే పుస్తక విష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని పుస్తకాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి,టి.సి.ఎస్. అధ్యక్షులు వి. రాజన్న, అదనపు డి.జి.పి. ఎం.ఎం. భగవత్,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆవినాష్ మహంతీతోపాటు ఏస్సీఏస్సీ సంస్థ ప్రతినిధులు,ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్కర ఆవిష్కరణ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ పుస్తక ఆవిష్కరణలో ప్రధానంగా యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారిలో తమవంతు సేవలు అందించిన వాటి గురించి క్లుప్తంగా వివరించిన ప్రత్యేక పుస్తకం. అది కేవలం రాళ్ళగుట్టలనుంచి విశ్వనగరంగా ఏదిగిన సైబరాబాద్ చరిత్ర మాత్రమేకాదు. ఒక మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న వేళ.... మానవత్వం పరిమళించిన అరుదైన ఘట్టం. సాంకేతికత,మానవీయత కలగలిసిన సైబరాబాద్ గడ్డపై కరోనా కష్టకాలంలో వెల్లివిరిసిన సేవా దృక్పథానికి అక్షర రూపమే "ది ఎక్స్ట్రా మైల్" ప్రముఖ శాస్త్రవేత్త డా. అరుణ్ తివారి,ఏస్సీ ఏస్సీ మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ ఏదుల సంయుక్తంగా రచించిన ఈ పుస్తకం. సైబరాబాద్ ఆవిర్భావంతోపాటు కోవిడ్-19 సమయంలో సమాజం స్పందించన తీరును కళ్లకు కదుతుంది. సైబరాబాద్ పోలీసులు,ఐ.టి. నిపుణులు, వాలంటీర్లు చేసిన కృషిని ఈ పుస్తకంద్వారా ఆవిష్కరించారు. గోల్డెన్ మైల్ నుంచ ఏక్స్ ట్రా మైల్‌వరకు నాలుగు దశాబ్దాలకుపైగా హైదరాబాద్ పరిణామ క్రమాన్ని దగ్గరుండి చూసిన డా. అరుణ్ తివారి అనుభవాలతో ఈ పుస్తకం ప్రారంభం అయింది. 1998లో సైబర్ టవర్స్ నిర్మాణం, శంషాబాద్ విమానాశ్రయం,ఓ.ఆర్.ఆర్.,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌వంటి మైలురాళ్ళతో సైబరాబాద్ రూపురేఖలు మారిన తీరున వివరించారు. ఈ నవ నగరం కేవలం కాంక్రీట్ నిర్మాణాలకే పరిమితం కాలేదని,ఆపద వచ్చినప్పుడు "ది ఏక్స్ట్రా మైల్"తీసుకుని నిలబడిందని విశ్లేషించారు. అంతర్జాతీయ సంస్థలు,ఐ.టి. ఉద్యోగులు,వలస కూలీలు,ఇలా భిన్న వర్గాల సమ్మేళనమైన సైబరాబాద్‌లో కరోనా సవాల్ విసిరినప్పుడు సోసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సిఎస్‌సి) రక్షణ కవచంలా నిలిచింది. ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటైన ఈ వేదిక, సైబరాబాద్ పోలీస్, ఏస్సీఏస్సీ నేతృత్వంలో 24 గంటల వార్ రూమ్‌గా సేవలందించింది.




# నిందితులనుంచి 4.05కోట్ల నగదు స్వాధీనం.....



సిటీబ్యూరో, మేజర్ న్యూస్‌ః హావాలా ద్వారా డబ్బులను ఆర్ టిజి ద్వారా మార్చి వేసి, డబ్బులను అంద జేస్తా మని చెప్పి,నిండా మోస గించిన ఇద్దరు హవాలా నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి రూ.4.05 కోట్ల నగదు డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నాగోల్‌కు చెందిన విశ్వనాథ్ చారి అనే బాధితుడు తన స్నేహితులు అయిన ప్రదీప్, రవిలు రూ.50 లక్షలను మహ్మద్ సుభాన్ పాషకు ఆర్‌టిజిఎస్‌ద్వారా డబ్బులను మార్పిడి చేయాలని అందుకు రూ.60లక్షలు ఆర్టీజీఎస్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని వారు నిలబెట్టుకోకపోవడంతో,తాను మోసపోయానని భావించి,బాధితుడు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. కేసును నమోదు చేసుకున్న తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, హవాలా డబ్బులను మార్పిడి చేయడంలో కీలక పాత్రను పోషించిన గుజరాత్‌కు చెందిన ప్రకాష్ మోతిభాయ్ ప్రజాపతి (30),ప్రజ్ఞేశ్ కీర్తి బాయ్ ప్రజాపతి (28)లను అరెస్టు చేసి,వారివద్దనుంచి రూ.4.05 నగదును రికవరీ చేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించిన బోయిన్‌పల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఎన్.ఆనంద్‌కుమార్,డి.ఎస్.ఐ. కె. చందర్,సైబర్ సెల్ జోన్ ఎస్.ఐ. శ్రీవర్ధన్,కార్ఖనా ఎస్.ఐ. ఆశోక్‌రెడ్డి, బోయిన్‌పల్లి కానిసేటబుళ్లు మురళి,ఎం.రాజేష్,ఏ. శివకుమార్,జి.బి.శరత్‌రాజ్,కె. రోష్ని కుమారి,ఎల్.కుమారస్వామి,హోమ్‌గార్డ్ బి. శ్రీనివాసులు,జి. తులసీదాస్‌లను డి.సి.పి. రాశ్మి పెరుమల్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘంటసాల పాటలు అజరామరం : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక, ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని, ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం అని, ఘంటసాల పాటలు అజరామరం అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొనియాడారు. శుక్రవారం సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కళ పత్రిక ప్రత్యేక సంచికను ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కడారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి ఆహుతులను అలరించింది.

## ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తూ, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల అందజేయతే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

## సికింద్రాబాద్ - సిద్దిపేట సెక్షన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్-సిద్దిపేట సెక్షన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు జోన్, డివిజన్‌కు చెందిన సీనియర్ రైల్వే అధికారులు కూడా ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ – సిద్దిపేట సెక్షన్‌లో రియర్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను సమీక్షించారు. ఈ విభాగంలోని కొన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లను పరిశీలించారు. కొమురవెల్లి మల్లన్న స్వామి భక్తులకు రైలు అనుసంధానాన్ని సులభతరం చేయడానికి మనోహరాబాద్ – కొత్తపల్లి నూతన బ్రాడ్ గేజ్ లైన్‌లోని రాబోయే హాల్ట్ స్టేషన్ అయిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పనులను జనరల్ మేనేజర్ పరిశీలించారు. జనరల్ మేనేజర్ కొత్త స్టేషన్ భవనం పనులను సమీక్షించి, ప్రాజెక్టును నిర్ణీత లక్ష్యంలోగా పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ సిద్దిపేట రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా చేసిన తనిఖీలో, ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ప్రాంతం, రిలే గదిని పరిశీలించారు. శ్రీవాస్తవ సిద్దిపేట –సిరిసిల్ల మధ్య జరుగుతున్న కొత్త రైల్వే లైన్ పనుల పరిశీలినలో , ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను సమీక్షించారు.

## సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. పేద విద్యార్థులకు నూతన దుస్తుల పంపిణీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబిఆర్ కామేశ్వర రావు ఆధ్వర్యం లో శుక్రవారం పేద విద్యార్థులకు నూతన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడ్డ హార్మోని న్యూట్రిసిటికల్స్ అధినేత డాక్టర్ అమితాబ్ గుమ్మన్, డాక్టర్ బింతీ గుమ్మన్, దేవ్, వేద్, పృధ్విరాజ్ గుమ్మన్ ఇతర కుటుం బ సభ్యులు ఈ సేవా కార్యక్రమానికి రూ 40,000 ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. వారి తల్లిదండ్రులు గైన్ సింగ్ గుమ్మన్ జ్ఞాపకార్థం శుక్రవారం సికింద్రాబాద్ లోని 3 షెల్టర్ హొమ్స్ ఆశ్రిత స్నేహగర్ బైబిల్ హౌస్, బాల తేజస్సు మోండా మార్కెట్, ఆశ్రిత బాయ్స్ హొం, లాల్ బజార్, సికింద్రా బాద్ ప్రాంతాలలో ఉంటూ చదువుకుంటున్న120 మంది విద్యార్థులకు 40,000 విలువ గల కొత్త బట్టలు అందజేసినట్లు చెప్పారు. అలాగే వారికి ఆరోగ్యకరమైన ఆహార పదా ర్థాలను అందించామని తెలిపారు. ఈ కార్య క్రమ నిర్వహణకు సహకరించిన డాక్టర్ హేమ లత, వెంకట్ రెడ్డి, దివ్య, చైతన్య లకు డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమితా బ్ గుమ్మన్, డాక్టర్ సురేష్ జకోటియా, ఆశ్రమ ఇన్చార్జ్ శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యాంత్రిక జీవనంలో దైవ చింతన అలవర్చుకోవాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆధునిక యాంత్రిక జీవనంలో దైవ చింతన అలవర్చుకోవడంతో ఒత్తిడిని తగ్గించి, మానసిక ప్రశాంతతను ఇస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఆ అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ ప్రవీణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్, బోగారం వెంకటేష్, గరిసె సతీష్, మంత్రి రఘునాథ్, గంగయోల రాకేష్, చింతల రాజు యాదవ్, పోశెట్టి భిక్షపతి, యాదగిరి యాదవ్, సాయినాథ్, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసుల నాకా బంధీ

## రూ. లక్షకు పైగా చలాన్లు వసూలుతో 19 వాహనాలు సీజ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నాకా బంధీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాత గుడి ప్రాంతాలలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు నాకాబంది చేపట్టారు. **ముమ్మర తనిఖీలు... పెద్ద సంఖ్యలో పోలీసులు:** ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా 60 మందికి పైగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు. **రూ. 1,04,095/- చలాన్ల వసూలు..** ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ పోలీసులు మొత్తం 643 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 79 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ల రూపంలో రూ. 1,04,095/- వసూలు చేసినట్లు సీఐ నరసింహ రాజు తెలిపారు. తనిఖీ చేసిన వాహనాల్లో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అంతేకాక, సరైన పత్రాలు లేని 19 వాహనాలను జప్తు చేసినట్లు సీఐ వెల్లడించారు. **భవిష్యత్తులోనూ కొనసాగుతాయి:** అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## వాసవి సంఘం ప్రతినిధి చిన్నారావు మృతి

### శ్రీకృష్ణ నగర్‌లో విషాదం



జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్: యూసఫ్‌గూడ డివిజన్, శ్రీకృష్ణ నగర్ బి బ్లాక్‌కు చెందిన వాసవి సంఘం సభ్యులు మరియు సేవా కార్యకర్త అయిన పుట్టా చిన్నారావు (60) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో చిన్నారావు కి గుండె నొప్పి రావడంతో, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం, వైద్యుల సూచన మేరకు ఆయనను ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఉస్మానియాలో చికిత్స పొందుతూనే తెల్లవారుజామున 3 గంటల సమయంలో చిన్నారావు తుదిశ్వాస విడిచారు. సేవారంగంలో చిన్నారావు కృషి: చిన్నారావు తమ కుటుంబ పోషణకు చిన్న చిన్న పనులు చేస్తూనే, శ్రీ వాసవి యువజన సేవా సంఘం నిర్వహించే అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహించేవారు. చిన్నారావు మృతి పట్ల పలువురు నాయకులు, వాసవి సంఘం సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అంత్యక్రియలు శనివారం ఉదయం పంజాగుట్ట స్మశానవాటికలో జరగనున్నాయి.

## లైబ్రరీలో అన్నదానం!




వాసవి క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ ఆధ్వర్యంలో చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. శారద (బైసాని సతీమణి) వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో కటికం నాగేశ్వరరావు, పి.రమేష్, , మారం లక్ష్మయ్యలు పాల్గొన్నారు **: ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## గ్లోబల్ సమ్మిట్‌లో నృత్యానికి ఎంతో భాగస్వామ్యం ఉంది-రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: భారతదేశంలోని ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నృత్య శైలి ఉందని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కాకతీయం ప్రత్యేకమైనదని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం రవీంద్ర భారతిలో పద్మశ్రీ పద్మజారెడ్డితోపాటు వారి శిష్య బృందం ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమానికి డిప్యూటీ సి.ఎం. ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కాకతీయానికి సంబంధించి లోతుగా అధ్యాయనం చేసి,వాటిని పుస్తకరూపంలో తీసుకురావడమేగాక నృత్య రూపకంగా తీసుకువచ్చి, తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేకతను తీసుకువచ్చిన ఘనత పద్మశ్రీ పద్మజారెడ్డికే దక్కడం ఎంతో అభినందనీయమని,ఆమెను తాను మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని నాటకాల్లో స్వాంతన ఉంటుందని,కాకతీయంలో పేరిణి నృత్యం యుద్ధానికి వెళ్ళే ముందు సూనికులను ఉత్తేజితులను చేసి, వారిలో శక్తిని పోగేసి యుద్ధానికి సిద్ధంచేసే సందర్భం ప్రస్ఫుటంగా నృత్య రూపంలో చూపిస్తున్న పద్మజారెడ్డి బృందానికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పద్మజారెడ్డి శిష్యులు ఖాళీయ మర్దనం నృత్య రూపకంలో సర్పాల నృత్యం కళ్లకు కట్టినట్లు చూపించారని,వారికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని,వారి శిష్య బృందం రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. సి.ఎం. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ డిసెంబరు 7తో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గతంలో




చేసిన పనులను చెప్పుకోవడంతోపాటు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా విజన్ డాక్యుమెంట్‌నుఆవిష్కరిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఏలా ఉండబోతుంది అనేది ఈ డాక్యుమెంట్లో వివరించబోతున్నట్లు, 2047కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఏకానమికి కావల్సిన ప్రణాళికను ఈనెల 8,9వ తేదిల్ల ఆవిష్కరిస్తున్నామన్నారు. ఇన్ఫ్రా,ఇండస్ట్రీ,టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ అన్ని అంశాలను విజయం డాక్యుమెంట్లో వివరించనున్నట్లు ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన వ్యక్తులతోపాటు ప్రఖ్యాత సంస్థల సి.ఈ.ఓ.లను ఆహ్వానిస్తున్నామని,ఈ కార్యక్రమంలో కాకతీయ నృత్యాన్ని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ నృత్యాన్ని భాగస్వామిగా చేసే ఆలోచనను కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు,ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి జితేందర్‌రెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ బుర్ర వెంకటేశం,ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు

### మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి




కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు అని, విద్యార్థులు మరింత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ లో అన్యువల్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు జీవితంలో విద్యార్థుల అన్ని నిర్ణయాలకు మార్గం సుగమం చేస్తాయని, ఏ విలువలు లేకుండా, పిల్లలకు ఎటువంటి మార్గదర్శకత్వం ఉండదన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు అనంతరం విద్యార్థుచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమలను తిలకించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ జంట సర్కిలైన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు మంజూరు కాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో 3.50 కోట్ల రూపాయలు మంజూరవగా, జంట మున్సిపల్ సర్కిల్ల పరిధిలోని పలు కాలనీలలో చేపట్టవలసిన రోడ్ల నిర్మాణ పనులు, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరైన నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, స్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి వంటి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ లు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.